MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు



మంగళవారం 10 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# గల్లీకో బెల్ట్!

## 'బెల్ట్ దందా'కు అధికారులే అండ..!!

- తెల్లవారి నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు
- కిరాణా షాపు ముసుగులో బెల్ట్ దందా
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- నెలవారీగా మామూల మత్తులో అధికారులు?



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి**

ప్రభుత్వ అనుమతితో నడిచే వైన్ షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు కొనసాగుతాయి కానీ కానీ బెల్ట్ షాపులకు మాత్రం జెండా పండుగ, గాంధీ జయంతి పండుగలు అనే తేడా లేకుండా 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతుండడం గమనార్హం.

### అర్ధరాత్రి వరకు ఆగని దందా..

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపు దందా జోరుగా సాగుతోంది. అధిక ధరలకు బెల్టు యాజమాన్యాలు జేబులు నింపుకునేందుకు నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులలో తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి గంటల వరకు మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. అయినా కూడా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

2లో

### పేరుకే కిరాణం అమ్మేది మద్యం..

గ్రామాల్లోనూ కొంతమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు వైన్ షాప్ లో యజమానులు సిండికేట్ గా ఏర్పడి కొన్ని కొన్ని ఊర్లకు ఒక షాపు అనేవిధంగా నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్న కానీ ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామాల్లో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతుంది.

### గల్లీకో బెల్ట్ షాప్..

మండలంలోని పలు గ్రామాల్లో గల్లీకో బెల్ట్ షాపు వెలుస్తుండడంతో గ్రామంలోని యువత మద్యానికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. అప్పులు చేసి మరి అధిక ధరకు మద్యాన్ని కొనుగోలు చేసి ఇబ్బందుల పాలవుతున్నారు. బెల్ట్ షాపుల్లో వేకువజామున నుండి అర్ధరాత్రి వరకు మద్యం జరుగుతుండడంతో మద్యం ప్రియులు బెల్ట్ షాప్ ల వైపు మొగ్గు చూపుతున్నారు.



## మినీ చెత్త డంపింగ్ యార్డ్‌ని తలపిస్తున్న జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్

- దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో వ్యాధులు ప్రబలుతాయని భయాందోళన చెందుతున్న ప్రజలు
- స్థానిక కార్పొరేటర్ కి, జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం
- ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు

2లో

## అనాధ పిల్లలపై స్పందించిన జిల్లా బాలభవన్ అధికారులు

**ముగ్గురు పిల్లలకు గురుకుల పాఠశాలలో ప్రవేశం**

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్) :** నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామంలో తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయి అనాథలుగా మిగిలిపోయిన ముగ్గురు పిల్లలు వృధాంతంపై జిల్లా అధికారులు స్పందించారు. సోమవారం జిల్లా బాలబావన్ కోఆర్డినేటర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ పంచాయతీ కార్యదర్శితో కలిసి వారి ఇంటికి ఒక సందర్శించారు. పిల్లల సంరక్షణ రక్షణ గురించి విస్తృత కుటుంబ సభ్యులతో చర్చించారు. పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్లు ఇప్పించి ఇంటర్ వరకు ఉచిత విద్యను అందిస్తామని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో డిసిపిఓ నాగుల మీరా, చైల్డ్ లైన్ అధికారి లింగా నాయక్, సూపర్వైజర్ మంజులత, పంచాయతీ కార్యదర్శి గంగరాజు,అంగన్వాడీ టీచర్లు భత్తుల రేణుక తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ మాట అంగన్వాడి బాట ను విజయవంతం చేయాలి.

**జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా.**

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 09 :** ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగబోయే "అమ్మ మాట అంగనవాడి బాట" కార్యక్రమంలో అంగనవాడి టీచర్ల నుండి సిడిపిఓల వరకు క్షేత్రస్థాయిలో భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా అన్నారు. సోమవారం క్షేత్రస్థాయి సిబ్బందితో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా మాట్లాడుతూ ముందుగా అంగన్వాడి కేంద్రాలను అహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధంగా చూసుకొని పెరటి తోటలు పచ్చదనంపై శ్రద్ధ పెట్టి మొదటి రోజు వచ్చే పిల్లల తల్లితండ్రులతో అంగన్వాడి కేంద్రాలలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసుకొని ఫోటో దిగే విధంగా చర్యలు తీసుకోని, కార్పొరేట్ విద్యాసంస్థలకు అతీతంగా విద్యా బోధన అందిస్తున్న విధానం పై తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తూ, అంగన్వాడి కేంద్రాల శు భ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను చేర్పించే విధంగా గ్రామ మరియు పట్టణ స్థాయిలో స్వయం సహాయక గ్రూప్ సభ్యులు పిల్లల తల్లితండ్రులచే అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, తదుపరి "స్వచ్ అంగనవాడి"లో భాగంగా అంగన్వాడి కేంద్రాలను శు భ్రపరచుకొని అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు పోషక విలువలు అంగనవాడి కేంద్రాలలో పోషణ వాటికలు ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార విలువలు పెంపొందించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అంగనవాడి కేంద్రాలలో బోధిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యపై తల్లితండ్రులకు వివరిస్తూ అదేవిధంగా క్రీడా నైపుణ్యతతో కూడిన విద్యను ఏ విధంగా అనుసరించాలో తెలియపరచాల్సిన మెటీరియల్ను అంగన్వాడి కేంద్రాలలో ఉండే విధంగా చూసుకుంటూ, గ్రామ పట్టణాలలో ఉన్న ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి అట్టి కార్యక్రమానికి పిల్లల యొక్క తల్లితండ్రులు హాజరయ్యే విధంగా చూసుకోవాలని ఈ యొక్క సామూహిక అక్షరాభ్యాసానికి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు



ఎవరైతే శారీరకంగా దృఢంగా ఉండి క్రమం తప్పకుండా హాజరవుతూ విద్యాభ్యాసంలో ముందంజలో ఉన్న తల్లితండ్రులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు అయినటువంటి విద్యుత్ సరఫరా నీటి సరఫరా, ప్రీ స్కూల్ కిట్, ఇప్పటికే సిద్ధంగా ఉంచామని, త్రుచా తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎత్తు బరువులు క్రమం తప్పకుండా చూస్తూ వారి యొక్క ఆరోగ్య స్థితిగతులు పై తల్లితండ్రులకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అప్లికేషన్లలో నమోదు చేస్తూ పోషణ లోపం లేకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ పై ఉందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన :ఇందిరమ్మ అమృతం" పథకం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మన జిల్లాలో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని ఎవరైతే అంగన్వాడి కేంద్రాలలో 14 నుండి 18 సంవత్సరాల మధ్య నమోదైనటువంటి కిశోర బాలికలకు క్రమం తప్పకుండా అందజేస్తూ రక్తహీనత రహిత తెలంగాణ కోసం పాటుపడాలని కోరారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులకు అంగనవాడి కేంద్రాలు అందించే పౌష్టికాహారం విలువలు తెలియజేస్తూ అంగన్వాడీ కేంద్రాలలోని వాటిని వినియోగించుకోవడం వల్ల కలిగే లాభాలు తెలియజేస్తూ, విధిగా కిశోర బాలికలకు అనేమియా బారిన పడకుండా వైద్య సిబ్బంది సహకారంతో రక్త పరీక్షలు నిర్వహించాలని రాష్ట్రంలోనే అత్యధిక ప్రాజెక్టులు కలిగిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కావున అత్యధికంగా మూడు సంవత్సరాల పైబడిన చిన్నారులందరూ అంగన్వాడి కేంద్రాలు హాజరై విధంగా చొరవ తీసుకొని ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. ం అదేవిధంగా 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు అంగనవాడి కేంద్రాలలో నిర్వహించాల్సిన కార్యక్రమ వివరాలు వెల్లడించారు.



# మినీ చెత్త డంపింగ్ యార్డ్ ని తలపిస్తున్న జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్

**కూకట్ పల్లి, జూన్ 09 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ పరిధిలోని ప్రజలను పారిశుద్ధ్య సమస్య వెంటాడుతోంది. భరించలేని దుర్వాసనతో మురికి కూపంలా తయారైంది. దోమలు దండయాత్రతో జనం అవస్థలు పడుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ ప్రాంతంలోని వ్యర్థాలను పారిశుద్ధ్య అధికారులు ఇంతవరకు తొలగించలేదు. దీంతో వర్షం పడినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ఎన్టీఆర్ నగర్ కాలనీ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర బ్లాక్ నెంబర్ 136,143,144,145 వీటి మధ్య ఖాళీ స్థలం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో నిండిపోయాయి. జిహెచ్ఎంసి అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ ఖాళీ స్థలంలోనే చెత్త వేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం మినీ చెత్త డంపింగ్ యార్డ్ ని తలపిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో కాలనీల్లోని డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. చిన్నపిల్లలు, పెద్దవాళ్లు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీధుల్లోని చెత్తను శుభ్రం చేసే సిబ్బందే కరవయ్యారు. ఎన్టీఆర్ నగర్ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర అలాగే బ్లాక్ నెంబర్ 136,143,144,145 మధ్యలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. దీనికితోడు కుక్కలు, పందులు, గేదెలు చెత్తను చిందరవందర చేసేస్తుండడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం రాజ్యమేలుతోంది. దీనికి తోడు దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రహదారుల పైకి చెత్తాచెదారం చేరడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా కొంతమంది నివాసితులు తమ ఇళ్లలోని చెత్తను ఖాళీ స్థలం ఉన్న బ్లాక్ మధ్యలో వేసేస్తుండడంతో అవి వ్యర్థాలతో పేరుకుపోతున్నాయి. జిహెచ్ఎంసి అధికారులు పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికులతో చెత్త లేకుండా శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోగా మరింత జఠిలమవుతోందని జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు వాపోతున్నారు. జిహెచ్ఎంసి అధికారులు ప్రజల గోడును ఆలకించి, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇక్కడి స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# గల్లీకో బెల్ట్



**విచ్చలవిడిగా మద్యం విక్రయాలు..**

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తుండటంతో యువత



పెడదారి పడుతోంది. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పట్టించుకోని అబ్కారి అధికారులు..**

గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. అబ్కారీ శాఖ అధికారుల ప్రోత్సాహంతోనే గ్రామాల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసులు కూడా పట్టించుకోక పోవడంతో బెల్టుషాపుల నిర్వాహకులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

# వివేక్ వెంకటస్వామికి... మంత్రివర్గంలో చోటు కల్పించడం పై హర్షం వ్యక్తం చేసిన మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి కట్ట గాలిభ్ రోషన్.



**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 09(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గడ్డం వివేక్ వెంకటస్వామి నేడు మంత్రివర్గంలో వికసించడం ఉద్యమకారులకు, దళిత సంఘాలకు ఆనందాన్ని కలిగిస్తుందాని, తండ్రి గడ్డం వెంకటస్వామి (కాకా) బాటలో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఆది నుంచి ప్రజాసేవలోనే పాతుకుపోయిన కుటుంబంలో పెరిగిన వివేక్ ఏ పదవిలో ఉన్న సమాజం పట్ల బలమైన బాధ్యతను పెంచుకున్నారు. చెన్నూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సామాజిక న్యాయం పాటించి మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వడాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్న నారాయణపుర్ మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కట్ట గాలిభ్ రోషన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో మాల జాతి సామాజిక వర్గానికి పెద్దదిక్కై ముందుండి సామాజిక వర్గాన్ని చైతన్యపరిచి, మాలలకు అండగా నిలిచిన మాల జాతి ముద్దుబిడ్డ వివేక్ వెంకటస్వామి రానున్న రోజుల్లో మన మాల సామాజికవర్గన్ని విద్య, వైద్యం, రాజకీయాల్లో అండగా నిలవాలని మీ పక్షాన మీకు మద్దతుగా మన జాతి మీ వెంటే నడుస్తుందని మాట్లాడారు. ప్రభుత్వంలో ఉండి కూడా మాల జాతికి అన్యాయం జరిగిన రోజున ప్రశ్నించే గొంతుకై, యుద్ధానికి సిద్ధమై లక్షలాది మంది మాలలను ఏకతాటిపైకి తెచ్చిన గొప్ప నేత వివేక్ వెంకటస్వామి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో మాల మహానాడు తరపున హర్షం వ్యక్తం చేశారు.త్వరలోనే మంత్రి గడ్డం వివేక్ ని మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా దళిత సంఘాల,మాలల మహానాడు ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభను సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి వివేక్ వెంకటస్వామిని ఆహ్వాని స్తామన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మాలలకు జరిగిన అన్యాయాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకు వెళ్లి అర్హులకు ఇండ్లు లేని మాలలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా ఉద్యమిస్తామని,న్యాయం జరిగే వరకు మీ నాయకత్వం పోరాడుతామని మాలమాహానాడు మండల ప్రధాన కార్యదర్శి కట్ట గాలిభ్ రోషబ్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయి

**చెరువు సుందరీకరణను వెంటనే పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు**

**బోయిన్పల్లి లోని రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలి**

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జూన్ 09 (క్రైమ్ మిర్రర్) :** బోయిన్పల్లి లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బోయిన్పల్లి లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద అసంతృప్తిగా జరుగుతున్న పనులు పై అసహనం వ్యక్తం చేశారు. చెరువును రెండు సంవత్సరాల క్రితమే ఎంతో సుందరీకరణగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 17 కోట్లు నిధులు కేటాయించి పనులు మొదలుపెట్టామని, ఇక్కడ కాలనీవాసులు దోమలతో ఇబ్బంది పడుతున్న నేపద్యంలో గుర్రపు డెక్క నిర్మూలన, చెరువు శుద్ధి, బతుకమ్మ కుంట ఎంతో అందంగా తీర్చిదిద్దామని, ఇంకా చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాల్సి ఉందని ఇందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు. అలాగే చెరువు వద్ద మట్టి తెచ్చి వేయడం పై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాహనాలు పార్కింగ్ సంబంధించి నిర్మూలన చర్యలు తీసుకోవాలని, చెరువుని ఎంతో అభివృద్ధి చేద్దామన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తుంటే ఈ విధంగా అధికారులు నిర్లక్ష్యం చేయడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కార్పొరేటర్ ముద్దమ్ నరసింహ యాదవ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులతో సమస్యలపై చర్చించారు. ఇందులో కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వారి వారి కాలనీలో ఉన్న డ్రైనేజ్, విద్యుత్, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు సమస్యలపై వినతి పత్రాలు అందించి వారి సమస్యలను వివరించారు. వర్షాకాలం దృష్ట్యా కొన్ని కొన్ని కాలనీలో నీరు నిలవ ఉండడం వల్ల ఎన్నో ఇబ్బంది ఎదుర్కొంటున్నామని అలాగే డ్రైనేజీ సమస్యలు అక్కడక్కడ ఉన్నాయని ఆర్ఆర్ నగర్, హెచ్ సి ఎల్ కాలనీ మొదలగు కాలనీ వాసులు వివరించడం జరిగింది. ఇందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వారి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆ పత్రాలు అందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అలాగే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అనేక పనులు పెండింగ్లో ఉండిపోయాయని కొన్ని పనులు నిధులు కేటాయించినా కూడా ముందుకు సాగనివ్వడం లేదని, అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. బోయిన్పల్లి లోని ప్రధానంగా రోడ్డు విస్తరణ పనులు కూడా ఆగిపోవడాన్ని ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు వెళతామని అన్ని సమస్యలు సత్వరమే పూర్తి చేస్తామని ప్రజలకు ఎప్పుడూ నేను అండగా ఉంటానని అభివృద్ధికి ఎక్కడైనా అధికారులు కానీ, ప్రభుత్వం కానీ నిర్లక్ష్యం వహిస్తే ప్రజల పక్షాన పోరాడడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసు అధికారులు కూడా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగా ల అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన సమ్మర్ కోచింగ్ బాక్సింగ్ వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూన్ 09 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటి పరిధిలోని గండిమైసమ్మ స్టేడియంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ బాక్సింగ్ ముగింపు వేడుకలు సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, టాటా ఇన్స్రెన్స్ ఏజేంట్ రవికుమార్, బాక్సింగ్ కోచ్ లక్ష్మణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 1వ తేదిన ప్రారంభమైన సమ్మర్ కోచింగ్ జూన్ 6వ తేదిన ముగిసిందని, చిన్న బాక్సింగ్ ఛాంపియన్ షిప్తో ముగింపు వేడుకలు నిర్వహించామన్నారు.





# మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి, జూన్ 09(క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రి స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా స్థానిక చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు రోగులకు బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పారా శ్యామ్,తాళ్ళ రమేష్ గౌడ్ ఎర్రగౌతమ్ ,చింటూ,సందీప్, లక్ష్మణ్, శ్రీనాథ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్టాన్ని తూట్లు పొడుస్తున్న ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు

- ప్రభుత్వం వెంటనే విద్య హక్కు చట్టాన్ని అమలుపరచాలి
- ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఫీజులు నియంత్రించాలి
- బిఆర్ఎస్ వి స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 09 (క్రైమ్ మిర్రర్) :** ప్రైవేటు కళాశాలు, పాఠశాలలలో అధిక ఫీజులను కట్టడి చేయాలనీ బిఆర్ఎస్ వి స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ డిమాండ్ చేశారు. డొనేషన్ అడ్మిషన్ పేరుతో ప్రవేటు పాఠశాలలు, కళాశాలలు విద్యార్థుల తల్లితండ్రులనుండి విపరీతమైన డబ్బులు వసూలు చేసి చదువును వ్యాపారంగా మర్చుతున్నారని, ఫీజులు, యూనిఫాం, పుస్తకాల పేరొతో మోయలేని ఆర్థికభారాన్ని మోపుతున్నారని అశ్వంత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తు ఎవరికి వారు రాసుకున్న చట్టాన్ని అమలు చేస్తున్నారని విద్యా సంవత్సరం ప్రారంభం కావస్తున్న ఫీజుల నియంత్రణ పై ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రవేటు పాఠశాలలు ఇష్టారీతిన ఫీజులు పెంచుతూ లాభార్జన చేస్తున్నాయని, విద్యను వ్యాపారంగా మారిస్తే దేశభవిష్యత్ ప్రమాదంలో పడుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిచి విద్యాహక్కు చట్టాన్ని అమలుపరిచి ప్రవేటు కళాశాలలను, పాఠశాలలను కట్టడి చేయాలని అశ్వంత్ కుమార్ కోరారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మార్చునాపల్లి ఆవాస ప్రాంతం గుగులోతు తండాలో సోమవారం జరిగింది. బాధిత రైతు గుగులోతు చక్రు తెలిపిన వివరాల ప్రకారం తన వ్యవసాయ క్షేత్రంలో 11 ట్రాన్స్ఫర్ కు ప్రమాదవశాత్తు ఎద్దు తగిలి విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందింది. ట్రాన్స్ఫార్మర్ ఎత్తు పెంచాలని రైతు పలుమార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్నా అధికారులు పెడచెవిన పెట్టారని.నేడు 80వేలు విలువగల ఎద్దు విద్యుత్ షాక్ తో మరణించడంతో వ్యవసాయం ఎలా చేయాలని వాపోయారు.ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి..



**బాలానగర్, జూన్ 09 (క్రైమ్ మిర్రర్) :** అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో శనివారం చోటు చేసుకుంది. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని పాపయ్య యాదవ్ నగర్ కు చెందిన గద్దం ప్రకాష్ రావు(45), వృత్తిరీత్యా ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి తీవ్ర వంతులో కావటంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకెళ్లగా, అక్కడి డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. అట్టి విషయమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ మేరకు బాలానగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతుడి బాడీని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు. అనుమానాస్పద మృతిగా బాలనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

### నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన లక్ష్మణ్,వాకిటి శ్రీహరి లకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు రహీమ్ షరీఫ్



**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 09(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన మక్తల్ నియోజక వర్గం ఎంఎల్ఏ వాకిటి శ్రీహరి,ధర్మపురి నియోజకవర్గం ఎంఎల్ఏ లక్ష్మణ్ కుమార్ లను కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనారిటీ నాయకులు ఎండి రహీం షరీఫ్ హైదరాబాద్ లోని మినిస్టర్ క్వాటర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక వర్గాలకు చెందిన ఎంఎల్ఏ లను మంత్రి వర్గ విస్తరణలో భాగంగా మంత్రి పదవులు కేటాయించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎంపీడీవోకు వినతిపత్రం అందించిన జిపి సెక్రటరీలు..



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని 20గ్రామ పచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు వెంటనే ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో దేవేందర్ రావు కు సోమవారం అందించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు మాట్లాడుతూ ..గ్రామ పంచయతీకి సంబంధించిన ఐఎఫ్ఎంఐఎస్ ట్రెజరీ యందు పెండింగ్లో ఉన్న చెక్కులను వెంటనే క్లియర్ చేయాలని, గ్రామపంచాయతీలో నిధులు విడుదల చేయాలని, పెండింగ్ చెక్కులు క్లియరెన్స్ కాకపోవడం వలన గ్రామపంచాయతీలో మాకు క్రెడిట్ ద్వారా సామాగ్రి, ట్రాక్టర్ నడిపేందుకు డీజిల్ ఇవ్వడం లేదని తెలిపారు. గ్రామపంచాయతీ రోజువారి నిర్వహణ కొరకు మా సొంత డబ్బులు అప్పు వడ్డీతో తెచ్చి ఖర్చు పెట్టే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. 11. 6 . 2025 నుండి గ్రామపంచాయతీలో ఆర్థిక లావాదేవీలు చేయలేమని తెలిపారు. గ్రామపంచాయతీలలో నెలకొంటున్న సాధారణ సమస్యలు వీధి దీపాలు తాగునీటి సమస్య వంటివి తీర్చలేక పోతున్నామని వివరించారు. ఓపిఎస్ గా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు జేపిఎస్ గా ప్రమోట్ చేయాలని తెలిపారు. ఓపిఎస్ వ్యవస్థను రద్దు చేయాలని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల విధి నిర్వహణ కాలాన్ని సర్వీస్ గా పరిగణించి ప్రొటెక్షన్ డిక్లేర్ చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సాధారణ నిధులను ట్రెజరీ నుంచి తొలగించాలని, మున్సిపాలిటీ తరహాలో ప్రత్యేక బ్యాంకు ఖాతాను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిధులను గ్రామపంచాయతీకి సమకూర్చాలని అన్నారు. వారంలో మూడు పర్యాయాలు సమీక్షలు సమావేశాలు అని మండల కేంద్ర కార్యాలయానికి రావడం జరుగుతుంది. వాటికి ట్రావెలింగ్ అలివేషన్స్ ఇవ్వాలని, ఉపాధి హామీ కార్యనిర్వాహన కొరకు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు ఉన్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులను ఉపాధి హామీ సామాజిక తనిఖీ నుండి పంచాయతీ కార్యదర్శులను తొలగించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో దేవేందర్ రావు అందించారు. ఈ వినతి పత్రం అందించే కార్యక్రమంలో మండలంలోని 20గ్రామ పంచాయతీల కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి సదస్సులు



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** రైతుల భూ సమస్యలు పరిష్కారం కోసమే భూభారతి సదస్సు నిర్వహిస్తున్నామని తాసిల్దార్ ఎస్ హరికృష్ణ అన్నారు సోమవారం మరిపడిగా, సుద్దాల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ భూభారతిలో రెవిన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న వారి సమస్యల పరిష్కారం కోసం విచారణ జరిపి తగు న్యాయం చేస్తామని అన్నారు ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు కార్యక్రమానికి మంచి స్పందన ఉందని రైతులు తమ సమస్యలను తెలియజేస్తున్నారని మేము ఇచ్చే దరఖాస్తు ఫారం నింపి మీ దగ్గర ఉన్న దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలిపినట్లైతే పూర్తి విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు ముఖ్యంగా చనిపోయిన వారి స్థిర చరస్తులు కలిగి ఉన్న రైతులు సర్వేనెంబర్ ప్రకారంగా ఎలాంటి మార్పులు చేర్పులు ఉన్న చేసుకోవాలన్నారు పెండింగ్ లో ఇతర సమస్యలు ఏవి ఉన్నా కూడా ఈ సదస్సులో దరఖాస్తు చేసుకున్నట్లయితే విచారణ జరిపి పరిష్కరిస్తామని అన్నారు ఇందులో భాగంగా మరిపడిగా గ్రామంలో నుండి 120 దరఖాస్తులు రాగ సుద్దాల గ్రామంలో నుండి 80 దరఖాస్తులు వచ్చినట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నీలిమ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆర్ఐ అనసూర్య కృష్ణ నాగార్జున ఎల్లయ్య యాదగిరి మాధవి ఉమా వెంకన్న యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి...!

- **నవాబ్ పేట్ తహసీల్దార్ బుచ్చయ్య...!**
- **నారేగూడ గ్రామాన్ని పరిశీలించిన తహసీల్దార్..!**




**క్రైమ్ మిర్రర్ /జూన్(9)క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వర్షాకాలంలో తప్పని సరిగా పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరు పాటించాలని నవాబ్ పేట్ తహసీల్దార్ బుచ్చయ్య అన్నారు.సోమవారం నవాబుపేట మండలం నారెగూడ గ్రామాని తహసీల్దార్ బుచ్చయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాలు, వరదలతో నష్టం కలుగకుండా ముందస్తుగా శిథిలమైన, కూలిపోయేస్థితిలో ఉన్న ఇండ్ల ను గుర్తించి వెంటనే రిపోర్ట్ అందించాలని అన్నారు.వాతావరణంలో వచ్చిన మార్పులతో సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేయాలన్నారు.మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపర్చాలని,పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెత్త కుప్పలు,మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శిని శోభకు తెలిపారు.ఈ దానిలో గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలి

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** పెగడపెల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షతన బిజెపి మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు కన్నం అంజయ్య మాట్లాడుతూ 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోయాయని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశం నాలుగవ స్థానానికి చేరుకుందని రానున్న రోజుల్లో అమెరికా జర్మనీ తర్వాత అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతుందని అన్నారు. 11 ఏళ్ల పాలనలో దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తీసుకువచ్చిన అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటింటికి ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు కృషిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. బిజెపి రాష్ట్ర శాఖ సూచన మేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి బూతులో కనీసం 11 మొక్కలు నాటి వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా సమావేశ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆత్మనిర్భర్ లో భాగంగా మేక్ ఇండియా,మేడ్ ఇండియా,స్కిల్ ఇండియా లాంటి పథకాల ద్వారా భారతదేశం సొంత పరిజ్ఞానంతో ఆపరేషన్ సింధూర్ లో ప్రయోగించబడిన బ్రహ్మోస్ మిస్సైల్స్ ప్రపంచాన్ని నివ్వెర పోయేలా చేశాయని అన్నారు.ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ సీనియర్ నాయకులు గంగుల కొమురెల్లి, సంకిటి రవీందర్ రెడ్డి, కోట మల్లేశం,కొత్తూరు బాబు, తోడేటి గట్టయ్య, గంగాధర శ్రీనివాస్,మంద భీమయ్య, వరద రాము, కాశెట్టి రాజు, తడగొండ శ్రీనివాస్,పూసాలా సునీల్, కన్నం పవన్, చేపూరి సురేష్ నరుకుల శ్రీధర్,కూన కుమార్,మారుకొండ రాజయ్య, క్యాస నవీన్,అయిలవేణి అనిల్,మ్యాక భాస్కర్ రెడ్డి,పెద్ది భీరయ్య, తిరుపతి నాయక్,పూసాల మహేష్ గన్నవేని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతు సమస్యలకు పరిష్కారం



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని తాహాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.సోమవారం మిర్యాల, దిర్శనపెల్లి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.మిర్యాల నుండి 194,దిర్శనపల్లి లో 51 రైతులు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారని తహాసిల్దార్ తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# నమ్మకం బ్రతికిస్తే –మూఢనమ్మకం బలిచేస్తుంది

### అభివృద్ధికి అడ్డుగోడలా మారిన అంధ విశ్వాసాలు



**అనంతపూర్, జూన్ 09( క్రైమ్ మిర్రర్ ):** మనిషి జీవితంలో నమ్మకం ఒక శక్తివంతమైన సాధనం. అది ఆశను ఇస్తుంది, గమ్యం చూపిస్తుంది, ముందుకు నడిపిస్తుంది. అయితే ఆ నమ్మకం సత్యంపై, శాస్త్రీయతపై, ఆత్మవిశ్వాసంపై ఆధారపడితేనే అది పురోగతికి తోడ్పడుతుంది. లేదంటే అదే నమ్మకం మూఢనమ్మకంగా మారి వ్యక్తిని, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తుంది.

**భారతదేశం-విజ్ఞాన కేంద్రంలో మూఢత్వపు జాడలు!**

భారతదేశం ఒ ప్రపంచానికి విజ్ఞాన కేంద్రంగా వెలుగొందుతున్న దేశం. స్పేస్ టెక్నాలజీ, మెడికల్ సైన్స్, డిజిటల్ విప్లవంలో అభివృద్ధి సాధిస్తున్న దేశం. కానీ అదే దేశంలో, అదే సమాజంలో... అసంఖ్యాకమైన ప్రజలు ఇప్పటికీ జాతకాలు, మంత్రాలు, వాస్తు, పంచాంగాలు, దయ్యాలు, పూజలు , బాణామతి,అనే పేర్లతో మూఢనమ్మకాల అంధకారంలో బతికేస్తున్నారు. ఇటీవల నర బలులు, బాణామతి పేరుతో చంపడాలు , హింసించటాలు వంటివి పెరగడం మనుషులను అంధకారంలోకి నెడుతున్నాయి ఇవి ప్రతీ మతంలోనూ ప్రజలను పట్టి పీడిస్తున్న రుగ్మతలుగా ఉంటున్నాయి..

ప్రతీ ఒక్కరు వారి నమ్మకాలను, సాంప్రదాయాలను ఆచరించడం ఇతర మతాల వారి ఆచార సంప్రదాయాలను గౌరవించడం చాలా ముఖ్యం..దకానీ ఈ ఆచార సంప్రదాయాలు వారి అభివృద్ధిని పెంపొందించే విధంగా వుండాలే కానీ అజ్ఞానాన్ని విస్తరించేవిగా కాదు ..

**నమ్మకం , మూఢనమ్మకం వ్యత్యాసం**

నమ్మకం అనేది తెలియని విషయాన్ని తెలుసుకునే వరకు కలిగే ఆశ. కానీ తెలిసిన తర్వాత కూడా అదే తప్పుడు భావనను కొనసాగించడమే మూఢనమ్మకం. ఉదాహరణకు %–% సూర్యుణ్ని దేవుడిగా కొలచిన కాలం సరైనదే. కానీ శాస్త్ర విజ్ఞానం సూర్యుడు నక్షత్రమని నిరూపించిన తర్వాత కూడా భయంతో లేదా సంప్రదాయమనే ముసుగులో అతనిని దేవుడిగా భావించడం మూఢనమ్మకం కాక మరేమిటి?

**మూఢనమ్మకాలకు మూలాలు:**

అజ్ఞానం, చదువు లేకపోవడం%–% తార్కికతకు కొరత:

చదువు లేకపోవడం, శాస్త్రీయ దృక్పథం లేమి మూఢ నమ్మకాలకు గడ్డం అవుతుంది.

**భయం - సమస్యలపై అవగాహన లేకపోవడం:**

అసలు సమస్యల్ని అర్థం చేసుకోకపోవడం, భయంతో చర్యలు తీసుకోవడం మూఢనమ్మకాలకు దారి తీస్తుంది.

**సంప్రదాయాల పేరుతో మూఢత్వానికి ఊతం:**

"పెద్దలు చెప్పినదే నిజం", "ఇలా చేస్తే మంచిదే జరుగుతుంది" అనే మాటలు మూఢత్వానికి ఆధారస్తంభాలు.

**అమాయకత్వం-తర్కం లేని విశ్వాసం:**

ఏ విషయంలోనూ శాస్త్రీయంగా విశ్లేషించక, మాంత్రికులు, పూజారుల మాటలతో జీవితం నడిపించడం చాలా మంది అమాయక ప్రజల పరిపాటిగా మారింది.

మూఢనమ్మకాలు %–% ఎవరి జీవితాన్నీ వదలవు!

**వ్యక్తిగత జీవితాన్ని దెబ్బతీయడం:**

వివాహాలు, పిల్లల జాతకాలు, సమస్యలపై తంత్రాలు, మంత్రాలు, నరబలులు %–% ఇవన్నీ కుటుంబాలను నాశనం చేస్తున్నాయి.

**ఆర్థికంగా దివాళా:**

పూజలు, హెూమాలు, తాయత్తులు పేరిట లక్షల రూపాయల ఖర్చు. అసలైన పరిష్కారం లేకుండా మోసపోతున్న ప్రజలు!

**సామాజిక అన్యాయం:**

బాలింతలపై మూఢనమ్మకాల పేరు మీద పీడనలు, బాలికలపై ఆచారాల పేరుతో అణచివేత, లింగ వివక్ష %–% ఇవన్నీ సమాజాన్ని వెనక్కి తీసుకెళ్తున్న తుపానులే!

**వ్యవసాయానికి భూతబాధ:**

జీవ రసాయనాల కన్నా బానామతికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి వ్యవసాయ భూములను హానిచేసే పద్ధతులు రైతుల భవిష్యత్తును మింగేస్తున్నాయి.

**భూతాల నమ్మకాలను విడిచిపెట్టాలి!**



మనుషుల బలహీనతలను, భయాన్ని ఆసరాగా తీసుకుని కొందరు వారి వ్యాపార స్వార్ధలకు ఈ మూడ నమ్మకాలను వ్యాప్తి చేసి పబ్బం గడుపుకుంటున్నారు, అలాంటిని వారిని అడ్డుకోవడం అందరి బాధ్యత గ్రహబలాలపై కాదు– కష్టపడి కలలు నెరవేర్చే నీ బలంపై నమ్మకం పెట్టు అనుకున్నది సాధిస్తావులి .. ఆత్మవిశ్వాసం ముద్దు అంధ విశ్వాసం వద్దు

**జి. అజయ్ కుమార్ సామాజిక విశ్లేషకులు**

# ఆవు దూడ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు



**కూకట్ పల్లి, జూన్ 09 (క్రైమ్ మిర్రర్) :** ఆవు దూడ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రగతి నగర్ 1 సంక్షేమ సంఘం అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ 1బస్తీలో ఈ నెల 16న జరిగే కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు తెలిపారు. సోమవారం నిర్వహించి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి యజమానులను కలిసి ఆవు దూడ గుర్తుపై ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. బస్తీ కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తులకు కచ్చితంగా ఓటేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ బస్తీలో ప్రధానంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని నిరంతరం బస్తి వాసులకు అండగా ఉంటానని అయన హామీనిచ్చారు. ఇంటి యజమాను అందరూ ఆలోచించి బస్తీ కోసం అహర్నిశలు శ్రమించే అభ్యర్థికి ఓటు వేయాలని మాచర్ల విష్ణు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇంటి యజమానులు, నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం

**తెలంగాణ చరిత్రలో ప్రప్రథమంగా**

**కేబినెట్ ?లో తొలిసారి నలుగురు ఎస్సీలు**

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**

**కూకట్ పల్లి, జూన్ 09 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ మంత్రివర్గంలో దళితులకు 25 % కేటాయించిన సందర్భంగా గాంధీభవన్ లో తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం అమలుకు అగ్రప్రాధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని, సుదీర్ఘ కాలం తర్వాత పూర్తిగా ఎస్సీ, ఎస్టీ, బీసీలతోనే మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని అన్నారు. సీఎం మినహా మిగతా 14 మంది మంత్రుల్లో 57 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలే అని, కొత్త మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి కి సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యం ఇస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం సాధ్యం అని, ఇందుకు ప్రస్తుత మంత్రివర్గ విస్తరణే నిదర్శనం అని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సామాజిక న్యాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కొత్త మంత్రులకు, నూతన డిప్యూటీ స్పీకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ చరిత్రలో ప్రప్రథమంగా కేబినెట్ ?లో తొలిసారి నలుగురు ఎస్సీలు ఉన్నారని, ఇప్పటికే ఎస్సీ వర్గానికి చెందిన భట్టి విక్రమార్క కి డిప్యూటీ సీఎంగా, దామోదర రాజనర్సింహ కి వైద్యారోగ్య శాఖ మంత్రిగా కేబినెట్ లో బాధ్యతలు చేపట్టారని అన్నారు. తాజాగా



ఇదే సామాజిక వర్గానికి చెందిన వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్? కి సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్?లో చోటు ఇచ్చారని అన్నారు. దీంతో తెలంగాణ కేబినెట్ లో దళితులు 26.66 శాతానికి పెరిగారని, కీలకమైన స్పీకర్ పదవి కూడా ఎస్సీ సామాజిక వర్గానికే ఇవ్వడం కాంగ్రెస్ ఘనత అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట స్వామి, జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి శివ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# సమున్నత వ్యక్తిత్వం, సౌశీల్యమును విద్యార్థులలో పెంపొందించాలి





✦ చౌటుప్పల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి మధుసూదన్ రెడ్డి

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పురపాలక కేంద్రంలో బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్, పాలకుర్త శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాన దీప్తి పురస్కారములను చౌటుప్పల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాన దీప్తి పురస్కారములను అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రతిభ కనబరిచిన 30 మంది విద్యార్థులకు పురస్కారాలు అందజేయడం జరిగినది. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సౌకర్యాలను తమకు అనుకూలంగా మలుచుకొని ప్రతిభ ను ప్రదర్శించాలన్నారు. చిన్నతనం నుండే చదువులపై ఏకాగ్రత సాధించి ఉన్నత స్థానాలు పొంది పుట్టిన జన్మభూమికి పేరు తేవాలన్నారు. అందుకొరకు సమున్నత వ్యక్తిత్వమును సౌశీల్యమును పెంపొందించుకోవాలన్నారు. ఆకర్షణలకు దూరంగా ఉండి మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించాలన్నారు. బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ చైర్మన్ బడుగు శ్రీరాములు మాట్లాడుతూ... కృత్రిమ మేధస్సు పై శ్రద్ధ తగ్గించి సహజ మేధస్సు పెంపొందించుకోవాలని అన్నారు. పాలకుర్త శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్త మురళి గౌడ్ మాట్లాడుతూ... పల్లెల నుండి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని దాని కొరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు నెలలకు ఒకసారి ఉచిత అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దబ్బటి శేఖర్, అక్షయ, పోలోజు రాజు, వెంకటాచారి విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కబ్జాలో ప్రకారం రికార్డులు గూగుల్ మ్యాప్ ని మార్చాలి..!

**రెవిన్యూ సదస్సులో ఫిర్యాదు చేసిన నారేగూడ రైతులు...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** నారేగూడలో 140 మంది రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని సోమవారం నవాబ్ పేట్ మండలం పూల్లపల్లి గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నారేగూడ గ్రామానికి చెందిన 1నుండి 130 వరకు గల పలు సర్వే నంబర్లల్లో సుమారు 560 ఎకరాల భూమిని 100 ఏళ్లక్రితం ఆలూరు దొర సీతారామ రావ్ వద్ద కొనుగోలు చేశామన్నారు.కానీ అప్పట్లో సర్వే చేసిన రికార్డు ప్రకారం అధికారులు భూములు ఇవ్వలేదని, కబ్జాలో ఉన్న ప్రకారంగా ఉండమని చెప్పారని వారు తెలిపారు.దాని ప్రకారంగానే 100 ఏళ్ల నుండి సుమారు 140 మంది రైతులకు భూమిని కేటాయించిన ప్రకారం కబ్జాల ఉన్నాము కానీ గూగుల్ సర్వే ప్రకారం లేమన్నారు.కావున తహసీల్దార్ సమస్య పట్ల చొరవ చూపి మేము కబ్జాలో ఉన్న ప్రకారం రికార్డులు గూగుల్ మ్యాప్ లను మార్చాలని కోరుతున్నామన్నారు. ఇదే విషయం గురించి ఇంతకుముందు కలెక్టర్ కి ఫిర్యాదు చేశామని తెలిపారు. కావున అధికారులు మా నారేగూడ రైతుల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు.ఈ పిర్యాదు చేసిన వారిలో రైతులు, తదితరులు ఉన్నారు.

# ఆడబిడ్డలకు అండగా నిలిచిన చలమల్ల కృష్ణ రెడ్డి.

**▸▸ మృతుని కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం**

**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎర్ర పరమేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి విషయం తెలుసుకొని వెంటనే మృతుని భౌతికకాయానికి పూలమాలవేసి నివాళిలు అర్పించారు. అనంతరం ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు ఉండడంతో తన వంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి అనంతరం అంత్యక్రియలకు 10,000 ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని పేర్కొన్నారు. పిల్లల చదువులకు కూడా సహకరిస్తానని మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ప్రభాకర్ గౌడ్



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన నాలుగవ మహాసభల్లో కౌన్సిల్ సభ్యులుగా ప్రభాకర్ గౌడ్ ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నారాయణ వెంకటేశ్వర్లు ఏడుకొండలు లింగయ్య తదితరులు ఉన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి- ఎస్పీ శరత్ చంద్ర పవార్..

+ పోలీసు గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలన..

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేరుగా మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు..



# గ్రామస్తులంతా కంఠమహేశ్వరుడి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలి

- టిఆర్ఎస్ యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్
- శిఖర కలశ ప్రతిష్టాపనలో భక్తులకు రెండు రోజులు అన్నదానం..
- గుడి పునర్నిర్మాణానికి 55 వేల రూపాయల విరాళం
- స్థానిక ఎన్నికల బరిలో ప్రజల మద్దతు ఎక్కువే..!
- ఎక్కడా తగ్గేది లేదంటూ వరుస ప్రజా సేవలు..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని యరగండ్లపల్లిలో గల శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో, శిఖర కలశ ప్రతిష్టాపన ఉత్సవాలు మూడు రోజుల నుంచి ఘనంగా జరుగుతున్నాయి. స్థానికులు, బీఆర్ఎస్ యువజన నాయకుడు వల్లంల విమలసంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో, ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు రెండు రోజుల పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతే కాకుండా స్వామివారి గుడి పునర్నిర్మాణానికి తన వంతుగా 55 వేల రూపాయలను విరాళాన్ని అందజేశారు. సోమవారం సంతోష్ యాదవ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులతో, గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. శిఖర కలశ ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగస్వామ్యం కావడం తనకు సంతోషాన్ని కలిగించిందన్నారు. గౌడ కుల పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు తనను ఉత్సవాల్లో భాగస్వామ్యం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలు కాపాడే ప్రతి పండుగలకు, ఉత్సవాలకు తన సహకారం ఎల్లవేళలా తప్పనిసరిగా ఉంటుందన్నారు. అనంతరం స్వామివారి ఉత్సవాల్లో భాగస్వామ్యమై విరాళం అందించడమే కాకుండా, రెండు రోజుల పాటు అన్నదానం నిర్వహించినందుకుగాను సంతోష్ యాదవ్ ను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.. గ్రామంలో ప్రతి అభివృద్ధిలో ఆయన తోడ్పాటు గొప్పదని స్థానికులు అంటున్నారు.. ఆలయ నిర్మాణాలకే కాకుండా అనేక కార్యక్రమాలలో ఆయన ముందుండి నడవడంపై ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.. ఇక స్థానిక ఎన్నికల బరిలో నిలవడానికి ఆయన ముందుంటాడని, ప్రజా నాయకుడిని ప్రజలు వదులుకోరని అక్కడి అనుభవజ్ఞుల అంచనా.. రాజకీయం పక్కన పెడితే ప్రజలపై అతనికి ఉన్న ప్రేమ గొప్పదని సంభోదిస్తున్నారు చాలా మంది.. ఇప్పటికే సంతోష్ అభివృద్ధి ఆనవాళ్లు గ్రామంలో అక్కడక్కడా కనపడుతూనే ఉంటాయి..



# సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి పట్టుకొమ్మలు

ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జూన్ 09 (క్రైమ్ మిర్రర్) :** కాలనీలో అభివృద్ధి చెందాలంటే సంక్షేమ సంఘాలు ఎంతో దోహదపడతాయని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయశంకర్ కాలనీలో జరిగిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన పత్తేం మహేష్ పటేల్ కాలనీ వాసులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పత్తేం మహేష్ పటేల్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జయ శంకర్ కాలనీలో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులు కాలనీ ప్రజలందరికీ అన్నివిధాల సహకారాన్ని అందిస్తూ, కాలనీ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవిని ఉద్యోగం నుండి తొలగించాలి.

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి డిమాండ్...



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 09 :** దక్షిణ అయోధ్యగా కొనియాడుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి, దేవస్థానానికి అప్రదిష్ట తీసుకొచ్చే విధంగా దళిత జర్నలిస్టుల పట్ల వివక్షత తో భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి ప్రవర్తించడం బాధాకరమని ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా మాదిగ అన్నారు. రామాలయంలో జరుగుతున్న అవకతవకలపై మీడియా బహిర్గతం చేస్తే తప్పుడు కేసులు పెట్టి మీడియాను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. భద్రాచలం దేవస్థానం ఈవో కి దళితులన్న ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులన్న చిన్న చూపు అని స్పష్టమవుతుందని అన్నారు. కొంతమంది ఉన్నతాధికారుల అండతో భద్రాచలం దేవస్థానం ఈవో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఒంటెద్దు పోగడ పోతున్నారని అన్నారు. దళితులన్న ,దళిత జర్నలిస్టులన్న వివక్షతతో కూడిన తప్పుడు ప్రచారం చేస్తూ అవమానిస్తున్న భద్రాచలం దేవస్థానం ఈఓ ని తక్షణమే తొలగించి దళితుల పట్ల ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో దళితులంతా ఐక్యంగా దశల వారి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# లయన్స్ క్లబ్ తొలి మహిళ అధ్యక్షురాలుగా కమల రాజశేఖర్

**ఆధ్యాత్మిక, సేవ రంగంలో విశిష్ట సేవలు అందించిన కమలా రాజశేఖర్**

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 09 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కమ్మ సత్రం నందు లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ నూతన కమిటీ 2025-26 సంవత్సరానికి గాను 32వ అధ్యక్ష,కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ తొలి అధ్యక్షులుగా కమల రాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. కమల రాజశేఖర్ చదువుకునే రోజుల్లోనే పలు సేవా కార్యక్రమాలు చేపట్టే వారిని తన సన్నితులు పేర్కొన్నారు. బి ఏ చదివిన కమలా రాజశేఖర్ తన తండ్రి వైద్యులు కావడంతో పేదవారి కష్టాలు ఎలా ఉంటాయో కల్లారా చూసిన వ్యక్తి. చదువు అయిపోయిన తర్వాత భద్రాచలం ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు పిన్నింటి రాజశేఖర్ తో వివాహం జరిగింది. భద్రాచలం ఏజెన్సీ అంటేనే గిరిజనులు ఎక్కువగా ఉండే ప్రాంతం, మొదట్నుంచి కమల రాజశేఖర్ కి సేవ చేయటం అంటే చాలా ఇష్టం, వివాహం అయిన తర్వాత డాక్టర్ రాజశేఖర్ కూడా ప్రోత్సహించడంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేయటం అదృష్టంగా భావించిన కమల రాజశేఖర్, 2011లో వికాస తరంగిణి సంస్థ ద్వారా ఆధ్యాత్మిక సేవా రంగంలో తొలి అడుగులు వేస్తూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సేవలో ప్రతిరోజు సేవ చేస్తూ భక్తులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు. లయన్స్ క్లబ్ సభ్యులుగా 32 సంవత్సరాలుగా




కొనసాగుతూ 2025- 26 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ తొలి మహిళ అధ్యక్షురాలు కావడం విశేషం. దుమ్ముగూడెం మండలంలోని సొంత గ్రామం లక్ష్మీనరం, సున్నంబట్టి గ్రామాల్లో ఆలయాలను నిర్మించి భక్తులకు స్వామివారి సేవలను అందేందుకు దోహదపడ్డారు. భద్రాచలం పట్టణంలోని బస్టాండ్ వెనక శివానంద ఆశ్రమం అధ్యక్షురాలుగా కొనసాగుతూ ఎంతోమంది అనాధలకు చేయూతని ఇస్తున్నారు. కమల రాజశేఖర్ గోదారి వరదల సమయంలోనూ, కరోనా సమయంలోను ప్రజలకు పలు రకాలుగా సేవలందించారు. ఆమె లయన్స్ క్లబ్ తొలి మహిళ అధ్యక్షురాలు కావడం పట్ల రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు ,వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఎల్బీనగర్ లో MDMA డ్రగ్స్ కలకలం

**క్రైమ్ మిర్రర్ ఎల్బీనగర్:** ఎస్ఓటీ, ఎల్బీనగర్ పోలీసులు నిషేధిత MDMAడ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ రోజు మధ్యాహ్నం సరూర్నగర్ ఇండోర్ స్టేడియం సమీపంలోని ప్రభుత్వ పెట్రోల్ బంక్ వద్ద హయత్నగర్ కు చెందిన మొహమ్మద్ ఖాసిముద్దీన్ నుంచి 17 గ్రాములMDMAను స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరుకు చెందిన సంతోష్ నుంచి కొనుగోలు చేశాడని, అతడు పరారీలో ఉన్నాడని అధికారులు తెలిపారు. నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి పంపామని వినోద్ కుమార్ తెలిపారు.

## బోనమెత్తిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని యరుగండ్లపల్లి గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న, శిఖర కళశ ప్రతిష్ఠాపనలో భాగంగా జరుగుతున్న ఉత్సవాలలో, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి పాల్గొని, ప్రజలతో కలిసి ఆమె బోనమెత్తారు..సురమాంబ కంఠ మహేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె భగవంతుడిని కోరుకున్నారు.. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు వల్లంల సంతోష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుకుడాపు ముత్యాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## మునుగోడులో మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి వర్ధంతి

**ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేసిన నేతలు**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మాజీ మంత్రి , పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8 వ వర్ధంతి వేడుకలు మునుగోడులో బి ఆర్ ఎస్ నేతలు జరుపుకున్నారు..ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మాధురి తో కలిసి రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు..ఆయన సేవలను కొనియాడారు..పాల్వాయి వెంకట్ రెడ్డి,మారగోని అంజయ్య గౌడ్,మేకల శ్రీనివాస్ రెడ్డి,ఈద శరత్ బాబు,యడవల్లి సురేష్ కుమార్,దుబ్బ రాజశేఖర్, దోటి కర్నాకర్,జిట్టగోని మల్లేష్, అయితగొని విజయ్ గౌడ్,పద్మారావు,పందుల రసూల్ బాయి, కుమార్,సురిగి రవి,లింగస్వామి,వనం లింగయ్య ,పందుల సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించండి : శ్రీరాములు అందెల

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు మహేశ్వరం నియోజకవర్గంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించాలని, అలాగే అనుమతులు లేకుండా నడిపిస్తున్న మదర్సాలను తొలగించాలని మరియు ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అక్రమంగా నోట్ బుక్స్ మరియు యూనిఫామ్ లు తల్లిదండ్రులకు అమ్ముతున్నారని వీటి అన్నిటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మా రెడ్డి, రవికాంత్ గౌడ్, సురేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో ఆర్డీవో రమణా రెడ్డి..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలో వట్టిపల్లి గ్రామ పంచాయతీ నందు, రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో చండూర్ డివిజన్ ఇంచార్జ్ ఆర్డీవో రమణారెడ్డి పాల్గొన్నారు.. ప్రజలకు భూ భారతిపై అవగాహన కల్పిస్తూ, భూ సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.. పలు రకాల సమస్యలను విని రికార్డులను పరిశీలించి, ఉన్న సమస్యను, పరిష్కారాన్ని ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు.. ఈ సందర్భంగా మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను నేరుగా వింటూ, వారి వద్ద నుండి పిర్యాదులు స్వీకరిస్తున్నామని, సోమవారం మండలంలో లెంకలపల్లి, వట్టిపల్లి గ్రామాలలో రెండు బృందాలుగా ఏర్పడి, పిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.. ప్రజల సమస్యలను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ఆధారంగా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.. ఈ సందర్భంగా లెంకలపల్లి గ్రామంలో 39 వట్టిపల్లి గ్రామంలో 119 చొప్పున పిర్యాదులు అందాయని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీను, సిబ్బంది కృష్ణ, వెంకటేష్, లింగస్వామి ఉన్నారు..

